

ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం

RNI No:/2023/87888

ఎడిటర్; నాగేంద్ర సంపుటి : 01 । సంచిక : 269 । హైదరాబాద్ బుధవారం 29-12 - 2024 పేజీలు : 4 । వెల రూ.6/-


## వైద్య ఆరోగ్య శాఖలో కీలక ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం



వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష
**190 కొత్త 108**
వాహనాల కొనుగోలుకు పచ్చజెండా
**104** అంబులెన్స్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు

ఏపీ సీఎం చంద్రబాబు నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖలో పలు కీలక ప్రతిపాదనలకు ఆయన ఆమోదం తెలిపారు. **190** కొత్త **108** వాహనాల కొనుగోలుకు పచ్చజెండా ఊపారు. ఇందుకు రూ.**60** కోట్ల వ్యయం కానుంది. **108** డ్రైవర్లకు జీతంతో పాటు అదనంగా రూ.**4** వేలు ఇచ్చే విధానాన్ని మళ్లీ తీసుకురావాలని సీఎం నిర్ణయించారు.



### అధికారులపై దాడి చేస్తే తాట తీసుడే
## వైసిపికి పవన్ కల్యాణ్ వార్నింగ్

కడప : ఆధిపత్యం అహంకారంతో అధికారులపై దాడులు చేస్తున్నారు.. ఇష్టారీతిన చేస్తామంటే చూస్తూ ఊరుకోం.. తాట తీస్తామని వైసిపి నేతలకు వార్నింగ్ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. . అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్త కాదని అన్నారు.



# మౌనమునికి కన్నీటి వీడ్కోలు.
## నిగమ్ బోధ్ ఘాట్‌లో ముగిసిన అంత్యక్రియలు

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు బోధ్ నిగమ్ ఘాట్‌లో పూర్తయ్యాయి. మాజీ ప్రధానికి అధికారిక ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి.

ఈ క్రమంలో బోద్ నిగమ్ ఘాట్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులర్పించారు.






**మెల్బోర్న్ టెస్టులో నితీశ్ కుమార్ రెడ్డి సూపర్ సెంచరీ**
**జట్టు కష్టాల్లో ఉన్న వేళ ఆపద్బాంధవుడిలా ఆడిన తెలుగుతేజంట్వీట్ చేసిన వైసీపీ అధినేత జగన్**

మెల్బోర్న్ టెస్టులో వీరోచిత శతకంతో ఎక్కడ చూసినా యువ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి పేరు మార్మోగుతోంది.



### బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం

తమ పార్టీని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుంటుందని విమర్శ
ప్రజలకు అందిస్తున్న పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపాటు



### కియోస్క్ మిషన్లతో సులభతరంగా విరాళాలు
**50 రోజుల్లో రూ.55లక్షలు విరాళం**

తిరుమల : టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.1 నుండి రూ.లక్షలోపు విరాళం ఇవ్వదలచిన భక్తుల కోసం సులభతరంగా విరాళం ఇచ్చేందుకు వీలుగా తిరుమలలోని శ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కియోస్క్ మిషన్లు (సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్ లైన్ పేమెంట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.



## పూర్తైన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు

భారత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియలు బోధ్ నిగమ్ ఘాట్‌లో పూర్తయ్యాయి. మాజీ ప్రధానికి అధికారిక ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిగాయి. ఈ క్రమంలో బోద్ నిగమ్ ఘాట్‌కు చేరుకున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నివాళులర్పించారు. ఆ సమయంలో మూడు సైన్యాలు మాజీ ప్రధానికి సెల్యూట్ చేశాయి. ఆ క్రమంలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ భౌతికకాయాన్ని త్రివర్ణ పతాకంతో కప్పి ఉంచారు. ఈ నేపథ్యంలో ప్రధాని మోదీ, రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా, ఉపాధ్యక్షుడు జగదీప్ ధంఖర్ బోద్, జేపీ నడ్డా సహా పలువురు నేతలు హాజరై నివాళులు అర్పించారు.

**దీంతోపాటు వీళ్లు కూడా..**

ఆర్మీ ఫిరంగి రైలులో పార్థివ దేహాన్ని నిగంబోధ్ ఘాట్‌కు తరలించారు. రాహుల్ గాంధీ మృతదేహంతో వాహనంలో కూర్చుని అక్కడకు వచ్చి నివాళులు అర్పించారు. ఘాట్ వద్ద కాంగ్రెస్ చీఫ్ ఖర్గే, సోనియా గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సహా పలువురు కాంగ్రెస్ నేతలు హాజరై నివాళులర్పించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ అంత్యక్రియల నిమిత్తం భూటాన్ రాజు, మారిషస్ విదేశాంగ మంత్రి భారత్ చేరుకున్నారు. అంతకుముందు శుక్రవారం ప్రధాని మోదీ, రాష్ట్రపతి ముర్ము సహా దేశంలోని నాయకులందరూ ఆయన నివాసంలో నివాళులర్పించారు.



అణు ఒప్పందంలో కీలక పాత్ర

భారత్, అమెరికాల మధ్య పౌర అణు ఒప్పందంలో మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారు. అమెరికా మాజీ విదేశాంగ మంత్రి కండోలీజా రైస్ కూడా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ పాత్రను గుర్తు చేసుకున్నారు. ఆయనను గొప్ప నాయకుడిగా అభివర్ణించారు. రెండు దేశాల మధ్య చారిత్రక పౌర అణు ఒప్పందం ద్వారా అమెరికా-భారత సంబంధాలను ప్రాథమికంగా కొత్త స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన సహాయం చేశారని కండోలీజా అన్నారు.

**ఆర్థిక సంస్కరణల విషయంలో**

అంతర్జాతీయ ద్రవ్య నిధి మొదటి డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ అయిన గీతా గోపీనాథ్.. సింగ్ 1991 బడ్జెట్ గురించి ప్రస్తావించారు. ఇది మిలియన్ల కొద్దీ భారతీయుల ఆర్థిక అవకాశాలను గణనీయంగా మెరుగుపరిచిందని సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ %శ% లో పోస్ట్ చేశారు. సింగ్ మరణం భారతదేశానికి, ప్రపంచానికి తీరని లోటు అని కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో కూడా సంతాపం తెలిపారు. ఈ క్రమంలో దీర్ఘకాలం పనిచేసిన నాయకులలో ఒకరిగా, ఆయన దేశ ఆర్థిక వ్యవస్థను మార్చారని పేర్కొన్నారు. లక్షలాది మందిని పేదరికం నుంచి బయటపడేలా చేశారని వెల్లడించారు. కెనడాతో సహా ప్రపంచంతో బలమైన సంబంధాలను నిర్మించారని గుర్తు చేసుకున్నారు.

## అధికారులపై దాడి చేస్తే తాట తీసుడే
## వైసిపికి పవన్ కల్యాణ్ వార్నింగ్



కడప : ఆధిపత్యం అహంకారంతో అధికారులపై దాడులు చేస్తున్నారు.. ఇష్టారీతిన చేస్తామంటే చూస్తూ ఊరుకోం.. తాట తీస్తామని వైసిపి నేతలకు వార్నింగ్ ఇచ్చారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. . అధికారులపై దాడి చేయడం వైసీపీకి కొత్త కాదని అన్నారు. వైసీపీ నేతల దాడిలో గాయపడి కడప రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నఎంపిడివో జవహర్ బాబును ఆయన నేడు పరామర్శించారు. వైసిపి నేతల దాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆలాగే జవహర్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులతో మాట్లాడారు.. అనంతరం పవన్ మీడియాతో మాట్లాడుతూ, ఇంకా, ఇది వైసీపీ రాజ్యం అనుకుంటున్నారని, అందుకే ఎంపీడీవో జవహర్ బాబును అమానుషంగా కొట్టారని పేర్కొన్నారు.వారికి అహంకారంతో వాళ్లకు కళ్లు నెత్తికెక్కాయని, వాటిని కిందకు దించుతామని వార్నింగ్ ఇచ్చారు%% ఘటనా స్థలానికి సీఐ వెళ్తే తప్ప పరిస్థితి కంట్రోల్ కాలేదని తెలిపారు. ఇది కూటమి ప్రభుత్వమని, .. వైసీపీది కాదని వాళ్లను ఎలా నియంత్రించాలో తమకు తెలుసు అని అన్నారు. 11 సీట్లు వచ్చినా ఇంకా గాల్లో విహరిస్తున్నారని వైసిపి నేతలను ఉద్దేశించి వ్యాఖ్యానించారు.. మండిపడ్డారు. మరోవైపు, సింహాద్రిపురంలో రైతు కుటుంబం ఆత్మహత్య దురదృష్టకరం అన్నారు. రైతు కుటుంబం ఆత్మహత్యపై పోలీస్ నివేదిక అడిగాం.. ఎవరైనా బలవంతం చేస్తే చనిపోయారా.. అనేది విచారణలో తేలుతుంది.. సినిమాల గురించి చర్చ పెట్టకండిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు.

## వైద్య ఆరోగ్య శాఖలో
## కీలక ప్రతిపాదనలకు సీఎం చంద్రబాబు ఆమోదం

వైద్య ఆరోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష

190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు పచ్చజెండా

104 అంబులెన్స్ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా చర్యలు

ఏపీ సీఎం చంద్రబాబు నేడు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు. వైద్య ఆరోగ్య శాఖలో పలు కీలక ప్రతిపాదనలకు ఆయన ఆమోదం తెలిపారు. 190 కొత్త 108 వాహనాల కొనుగోలుకు పచ్చజెండా ఊపారు. ఇందుకు రూ.60 కోట్ల వ్యయం కానుంది. 108 డ్రైవర్లకు జీతంతో పాటు అదనంగా రూ.4 వేలు ఇచ్చే విధానాన్ని మళ్లీ తీసుకురావాలని సీఎం నిర్ణయించారు.

పేదలు ఆసుపత్రుల్లో చనిపోతే వారి మృతదేహాలను తరలించే మహాప్రస్థానం వాహనాల సంఖ్యను మరింత పెంచేందుకు ఆమోదం తెలిపారు. ఇక, ఎన్టీఆర్ బీమా విధానంలో రాష్ట్రాన్ని రెండు యూనిట్లుగా విభజించే పథకం అమలు చేయాలన్న ప్రతిపాదనకు చంద్రబాబు ఆమోదం తెలిపారు. ప్రస్తుతానికి ట్రస్టు విధానంలో ఎన్టీఆర్ వైద్య సేవ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అయితే ఈ కార్యక్రమాన్ని బీమా విధానంగా మలిచేందుకు ఉన్న అవకాశాలపై నేటి సమీక్షలో చర్చించారు.

గ్రామాల్లో వైద్య సేవలు అందించేందుకు 104 అంబులెన్స్ ల వ్యవస్థను మళ్లీ బలోపేతం చేయాలని నిర్ణయించారు. ఈ అంబులెన్స్ ల్లో ల్యాబ్ టెక్నీషియన్ ను నియమించి, పలు రకాల వైద్య పరీక్షలు చేసే సౌకర్యాన్ని మళ్లీ కల్పించాలన్న ప్రతిపాదనకు కూడా ఆమోదం లభించినట్టు తెలుస్తోంది. అదే సమయంలో... 108, 104, ఎన్టీఆర్ బీమా పథకం సేవలను ఒకే కాల్ సెంటర్ ద్వారా నిర్వహించాలన్న ప్రతిపాదన కూడా కార్యరూపం దాల్చనుంది. ఈ ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు నేటి సమీక్షలో అధికారులతో చర్చించారు.

ఇక, ప్రివెంటివ్ హెల్త్ కేర్ పై శ్రద్ధ చూపించాలని, 104 వాహనాల ద్వారా రక్త పరీక్షలు, ఇతర సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించే విధానాన్ని పైలట్ ప్రాజెక్టుగా అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వమే ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి హెల్త్ కార్డులు ఇచ్చే విధానం తీసుకువస్తే మంచి ఫలితాలు ఉంటాయని సీఎం అభిప్రాయపడ్డారు.

వైద్య రంగంలో ఏఐ సాంకేతికత సేవలు ఉపయోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని, అనారోగ్యంతో బాధపడే ప్రతి ఒక్కరూ ఆసుపత్రికి రావాల్సిన అవసరం లేకుండా, టెక్నాలజీ ద్వారా వైద్య సాయం పొందే విధానం రావాలని చంద్రబాబు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించేందుకు కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని అన్నారు.

## బ్రిలియంట్ సెంచరీ...
## తెలుగబ్బాయి నితీశ్ కు శుభాభినందనలు: జగన్

మెల్బోర్న్ టెస్టులో నితీశ్ కుమార్ రెడ్డి సూపర్ సెంచరీ

జట్టు కష్టాల్లో ఉన్న వేళ ఆపద్బాంధవుడిలా ఆడిన తెలుగుతేజం

ట్వీట్ చేసిన వైసీపీ అధినేత జగన్

మెల్బోర్న్ టెస్టులో వీరోచిత శతకంతో ఎక్కడ చూసినా యువ ఆల్ రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి పేరు మార్మోగుతోంది. టీమిండియా కష్టాల్లో ఉన్నప్పుడు బరిలో దిగిన నితీశ్... తిరుగులేని టెక్నిక్, పట్టుదలతో సెంచరీ సాధించిన వైనం ప్రముఖులను సైతం ఆకట్టుకుంది. టెస్టుల్లో తొలి సెంచరీ సాధించిన నితీశ్ రెడ్డిపై ప్రశంసల వర్షం కురుస్తోంది.

తాజాగా, ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ కూడా నితీశ్ సెంచరీపై స్పందించారు. "ఆస్ట్రేలియాతో బాక్సింగ్ డే టెస్టులో బ్రిలియంట్ సెంచరీ సాధించిన తెలుగబ్బాయి నితీశ్ కుమార్ రెడ్డికి శుభాభినందనలు. భారత జట్టు కష్టాల్లో ఉన్న వేళ, ఫాలో ఆన్ గండం పొంచి ఉన్న సమయంలో... జట్టు కోలుకోవడానికి తన వంతు కీలక పాత్ర పోషించాడు. ఇలాంటివే మరెన్నో చిరస్మరణీయ ఇన్నింగ్స్ లు ఆడేందుకు ఈ సెంచరీనే నాంది అనుకుంటున్నాను. మైదానంలో నితీశ్ తన విజయప్రస్థానాన్ని ఇలాగే కొనసాగించాలని, మరింత ఖ్యాతిని అందుకోవాలని ఆకాంక్షిస్తున్నాను" అంటూ జగన్ తన సందేశంలో పేర్కొన్నారు.

# కియోస్క్ మిషన్లతో సులభతరంగా విరాళాలు

**50 రోజుల్లో రూ.55లక్షలు విరాళం**

తిరుమల : టీటీడీ అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.1 నుండి రూ.లక్షలోపు విరాళం ఇవ్వదలచిన భక్తుల కోసం సులభతరంగా విరాళం ఇచ్చేందుకు వీలుగా తిరుమలలోని శ్రీ తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద కేంద్రంలో కియోస్క్ మిషన్లు (సెల్ఫ్ ఆపరేటెడ్ ఆన్ లైన్ పేమెంట్) ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే.

ఈ మిషన్ల ద్వారా అన్న ప్రసాదం ట్రస్టుకు 50రోజుల్లో రూ.55 లక్షలు విరాళం అందింది. తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయం, ఒంటిమిట్ట కోదండ రామాలయం, బెంగుళూరులో శ్రీవారి ఆలయంలో కూడా ఈ మిషన్లు ప్రారంభించారు. ఈ మూడు ఆలయాల్లో ఈ మిషన్ల ద్వారా 15రోజుల్లో రూ.5లక్షలు విరాళంగా అందింది.

%ఈరోజు పేరూరు సమీపంలోని శ్రీ వకుళామాత ఆలయంలో కూడా ఈ కియోస్క్ మిషన్ ను ప్రారంభించారు. మరో వారం రోజుల్లో విజయవాడ, చెన్నై,



హైదరాబాద్ లోని శ్రీవారి ఆలయాల్లో కియోస్క్ మిషన్లను భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నారు. ప్రస్తుతం అన్న ప్రసాదం ట్రస్టుకు మాత్రమే విరాళం ఇచ్చే అవకాశముంది. త్వరలో టీటీడీ ఆలయాల్లోని అన్ని సేవలకు ఈ మిషన్ల ద్వారా నగదు రహిత చెల్లింపు చేసే విధానాన్ని టీటీడీ అందుబాటులోకి తీసుకురానుంది.

## బీజేపీ, కాంగ్రెస్ పార్టీలపై
## అరవింద్ కేజ్రీవాల్ తీవ్ర ఆగ్రహం



తమ పార్టీని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్‌ను అడ్డుపెట్టుకుంటుందని విమర్శ

ప్రజలకు అందిస్తున్న పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని మండిపాటు

తయ పార్టీ ఇచ్చిన హామీలతో బీజేపీ భయపడుతోందని విమర్శ

ఢిల్లీలో తమ ప్రభుత్వాన్ని ఎదుర్కొనే ధైర్యం లేక బీజేపీ... కాంగ్రెస్ పార్టీని అడ్డుపెట్టుకుంటుందని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మండిపడ్డారు. ఢిల్లీలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఎల్‌జీ సెక్రటరియేట్ తాజాగా విచారణకు ఆదేశించింది. ఈ వ్యవహారంపై కేజ్రీవాల్ తీవ్రంగా స్పందించారు.

అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తమను అడ్డుకోవడానికే ఇవన్నీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఢిల్లీ ప్రజలకు తమ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను దెబ్బతీసేందుకు బీజేపీ ప్రయత్నాలు చేస్తోందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో తాము మరోసారి గెలిస్తే మహిళా సమ్మాన్ యోజన కింద మహిళలకు ప్రతి నెల రూ.2,100 ఆర్థిక సాయం, సీనియర్ సిటిజన్లకు అన్ని ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందిస్తామని ప్రకటించామని గుర్తు చేశారు. ఇందుకోసం ఇప్పటికే చాలామంది నమోదు చేసుకుంటున్నారని తెలిపారు.

తమ హామీలతో బీజేపీ భయపడుతోందని విమర్శించారు. ఈ పథకాలకు నమోదు ప్రక్రియకు అంతరాయం కలిగించడానికి గూండాలను కూడా పంపించారని ఆరోపించారు. బీజేపీకి మహిళలు, వృద్ధుల సంక్షేమం అవసరం లేనట్లుగా ఉందని ధ్వజమెత్తారు.ఏం జరిగింది?

సంక్షేమ పథకాల విషయంలో ఆమ్ ఆద్మీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడిందని కాంగ్రెస్ నేత, ఢిల్లీ అసెంబ్లీ అభ్యర్థి సందీప్ దీక్షిత్ లెఫ్టినెంట్ గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో దర్యాప్తు చేయాలంటూ ఢిల్లీ పోలీస్ కమిషనర్‌కు ఎల్జీ సెక్రటేరియట్ లేఖ రాసింది. కాంగ్రెస్ లేఖ రాస్తే, గవర్నర్ విచారణకు అనుమతించడంపై కేజ్రీవాల్ మండిపడ్డారు.

# నేను ఎక్కడికీ పారిపోలేదు: పేర్ని నాని

లాయర్ల సూచన మేరకు మీడియా ముందుకు రాలేదన్న పేర్ని నాని

పోలీసు విచారణ కంటే సోషల్ మీడియాలో రచ్చ ఎక్కువయిందని అసహనంతనను, తన కుమారుడిని అరెస్ట్ చేయాలని చూస్తున్నారని మండిపాటు

తాను పారిపోయానని తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ వైసీపీ నేత, మాజీ మంత్రి పేర్ని నాని మండిపడ్డారు. 15వ తేదీ నుంచి మూడు రోజుల పాటు మచిలీపట్నంలోనే ఉన్నానని... తన లాయర్ల సూచన మేరకే మీడియా ముందుకు రాలేదని చెప్పారు. తాడేపల్లిలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తమ గోడౌన్ లో బియ్యం బస్తాలు తగ్గాయని చెపితే... దానికి నగదు చెల్లించామని... అయినా కక్ష కట్టి తమపై కేసులు నమోదు చేశారని దుయ్యబట్టారు. ఏదీ తేలక ముందే తనను దొంగ అంటున్నారని చెప్పారు. పోలీసు విచారణ కంటే సోషల్ మీడియాలో రచ్చ ఎక్కువయిందని అసహనం వ్యక్తం చేశారు. జనవరి 2వ



తేదీలోగా తనను, తన కుమారుడిని అరెస్ట్ చేయాలనే ప్లాన్ లో ఉన్నారని పేర్ని నాని చెప్పారు. ఈ నెల 30వ తేదీన బెయిల్ పిటిషన్ పై తీర్పు ఉన్నందున అన్ని విషయాల గురించి మాట్లాడలేకపోతున్నానని తెలిపారు. తమ అధినేత జగన్ కంటే ఎక్కువగా తనను టార్గెట్ చేస్తున్నారని చెప్పారు.

## వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని, ఆయుధాల నైపుణ్యాలను పరీక్షించిన జిల్లా ఎస్పీ





**నంద్యాల క్రైం, డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో కర్నూలు మండలం, దిన్నేదేవరపాడు గ్రామ దగ్గర ఉన్న జగన్నాథగట్టు సమీపంలోని ఫైరింగ్ రేంజ్ లో జిల్లాలోని పోలీసు అధికారులు 2024 సంవత్సరంకు గాను ఫైరింగ్ ప్రాక్టీస్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా శనివారం వార్షిక ఫైరింగ్ ప్రాక్టీస్ లో పాల్గొని ఫిస్టల్ ద్వారా ఫైరింగ్ సాధన చేశారు. పోలీసు అధికారులు తమ విధుల్లో వినియోగిస్తున్న ఆయుధాల పనితీరుపై పరిజ్ఞానం పెంపొందించుకోవాలని ఫైరింగ్ ప్రాక్టీస్ లో పోలీసులు విధుల్లో వినియోగించే ఆయుధాలతో ఫైరింగ్ చేయించారు. ఫైరింగ్ లో ప్రతి ఒక్కరు పాల్గొని మంచి మెళకువలు నేర్చుకోవాలన్నారు.శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల సేవలు చాలా కీలకమన్నారు. అత్యవసర సమయాలలో ప్రజల మాన,ధన,ప్రాణ రక్షణకై ఎల్లవేళలా సంసిద్ధులై ఉండాలన్నారు. ఫైరింగ్ లో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులను ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, జిల్లా సాయుధ బలగాల అడిషనల్ లెఫ్ట్ చంద్రబాబు, డిఎస్పీలు శ్రీనివాస్ రెడ్డి, రామాంజి నాయక్, రవికుమార్, శ్రీనివాస్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు మంజునాథ్ శ్రీనివాసులు నాగభూషణం, జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



## భూ సమస్యల పరిష్కారమే రెవెన్యూ సదస్సుల లక్ష్యం - ఆర్డీవో నాగజ్యోతి




**బండి ఆత్మకూరు, డిసెంబర్ 28,( రిపబ్లిక్ న్యూస్):-**

రీ సర్వేలో తలెత్తిన భూ సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని ఆర్డీవో నాగ జ్యోతి అన్నారు. శనివారం మండలంలోని ఎర్రగుంట్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సులో ఆర్డీవో, డిప్యూటీ సర్వే అధికారి రవీంద్ర పాల్, స్పెషల్ ఆఫీసర్ రెహమాన్, తహసిల్దార్ పద్మావతి, డిప్యూటీ తహసిల్దార్ గురునాథ్ లు పాల్గొన్నారు. ఇందులో భాగంగా ఆర్డీవో మాట్లాడుతూ రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా రి సర్వేలో తలెత్తిన భూ సమస్యలను పరిష్కరించడం కోసమే గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులు ఎలాంటి అపోహలు పెట్టుకోకుండా తలెత్తిన సమస్యలను వినతి పత్రం రూపంలో అందించాలని కోరారు. వాటిని పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆమె రైతుల నుంచి నేరుగా వినతి పత్రాలు స్వీకరించారు. ఇందులో విస్తీర్ణంలో వ్యత్యాసాలు, మోటేషన్, జాయింట్ ఎల్ పి నంబర్ల ఇబ్బందులు వంటి సమస్యల తో కూడిన 14 వినతులు వచ్చినట్లు తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు సిద్దయ్య, మండల సర్వేయర్ పర్వీన్, వీఆర్వోలు నాగేశ్వరరావు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, ఏసు పాదం, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పంట పొలాల్లో మళ్ళీ కనిపించిన చిరుత పులి

**మహానంది, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్):**

మహానంది సమీపంలోని ఉద్యాన పరిశోధనా స్థానం పంట పొలాల్లో శనివారం చిరుతపులి కనిపించినట్లు వ్యవసాయ కూలీలు తెలిపారు. మహానంది సమీపంలోని అయ్యన్ననగర్ గ్రామానికి చెందిన పలువురు వ్యవసాయ కూలీలు పొలాల పనుల నిమిత్తం ఉద్యాన పరిశోధన స్థానానికి చెందిన పొలాలకు వెళ్లారు. అందులో భాగంగా ఉద్యాన పరిశోధన స్థానం సమీపంలోని పాలేరు వాగు దాటిన తర్వాత ఉన్న పంట పొలాల వద్ద పనులు చేస్తున్న వ్యవసాయ కూలీలు భోజనం చేసేందుకు వెళ్లారు. చెట్టు కింద భోజనం చేస్తూ ఉండగా అక్కడే సమీపంలో చిరుత పులి కనిపించడంతో భయాందోళనకు గురై పరుగులు తీశారు. విషయం తెలుసుకున్న ఉద్యాన శాఖ అధికారులు అటవీ శాఖ అధికారులకు సూచనలు ఇచ్చారు. ఇదిలా ఉండగా గతంలో పార్వతీపురం వైపు ఉన్న టోల్ గేట్ వద్ద ఒకసారి, ఎంసీ ఫారం గ్రామ సమీపంలోని పాలేరు వద్ద మళ్లీ ఒకసారి చిరుతపులి సంచరించిన విషయం తెలిసిందే.

## అధికారులపై దాడి హేయమైన చర్య- గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి:-ఎన్.చంద్రశేఖర్ (ఎంపీడీవో)

**పాములపాడు డిసెంబర్ 28 (రిపబ్లిక్ న్యూస్):-**

నంద్యాల జిల్లా, పాములపాడులోని, మండల ప్రజా పరిషత్%ు% కార్యాలయం ఎదుట ఎంపీడీవో- యన్.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో కార్యాలయం సిబ్బందితో శనివారం నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో-ఎన్. చంద్రశేఖర్, తదితర అధికారులు మాట్లాడుతూ గాలివీడు ఎంపీడీవో జవహర్ బాబుపై జరిగిన దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడి ఘటనపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన అధికారులు ,గాలివీడు ఎంపీపీ-పద్మావతమ్మ కుమారుడు, వైకాపా లీగల్ సెల్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ రెడ్డి మరియు 20 మంది అనుచరులతో కలిసి శుక్రవారం ఉదయం మండల పరిషత్ కార్యాలయానికి వెళ్ళాడన్నారు. ఎంపీపీ ఛాంబర్ తాళం ఇవ్వాలని అడగ్గా ఎంపీపీకి మాత్రమే ఛాంబర్ తాళాలు ఇస్తామని ఎంపీడీవో స్పష్టం చేశారన్నారు. మాకే ఎదురు చెబుతావా? అంటూ జవహర్ బాబుపై సుదర్శన్ రెడ్డి, అతని అనుచరులు ఒక్కసారిగా దాడికి దిగారన్నారు. కుర్చీలో నుంచి కిందపడిపోయినా ఆగకుండా కాళ్లతో తన్నుతూ పిడిగుద్దులు గుద్దారన్నారు. తీవ్రంగా గాయపడిన ఎంపీడీవో- జవహర్ బాబును పోలీసులు రాయచోటి ఆసుపత్రికి తరలించారన్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు సుదర్శన్ రెడ్డి ని అదుపులోకి తీసుకుని ఎస్పీ కార్యాలయానికి తరలించారన్నారు. దాడిలో పాల్గొన్న అతని




అనుచరుల కోసం కూడా గాలిస్తున్నారన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి కార్యాలయ సిబ్బది పంచాయతీ కార్యదర్శులు, ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, నిరసన వ్యక్తం చేశారు.

## స్పోర్ట్స్ అసోషియోషన్ బలోపేతానికి కృషి.... రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్

**మహానంది, డిసెంబరు28, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లాల వారిగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్ తెలిపారు. శనివారం ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు సతీష్ బాబు నంద్యాల పర్యటనకు వచ్చిన సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మహానందీశ్వర స్వామి వారి దర్శనార్థం వచ్చారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు ఓబులం ప్రసాద్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బోళ్ళ సతీష్ బాబు మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రతిరోజు తమ విధి నిర్వహణలో నిత్యం వార్తల సేకరణలో ఒత్తిడికి లోనై ఉంటారన్నారు.వారందరికీ మానసిక ఉల్లాసానికి ఆటవిడుపుగా జర్నలిస్టులు క్రీడల్లో కూడా తమ ఉనికిని సత్తాను చాటుకునేందుకు క్రీడలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి ప్రతి జిల్లాలో క్రీడా కార్యక్రమాలు జరుపుతున్నామని అన్నారు. ప్రతి జిల్లాలో జర్నలిస్టు క్రీడలను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.



# మహానందిలో వీకెండ్ సందడి

**మహానంది, డిసెంబర్ 28, (రిపబ్లిక్ న్యూస్):**

మహానంది ఆలయంలో శనివారం వీకెండ్ సందడి నెలకొంది. ఈ మేరకు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాలకు చెందిన భక్తులు వేలాది సంఖ్యలో వచ్చారు. ఈ మేరకు వారు శ్రీ కామేశ్వరీ దేవి, శ్రీ మహానందీశ్వర స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. భక్తులు స్వామి వారికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన పూజలు చేపట్టారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న కోదండ రామాలయం, వినాయక నంది, గరుడ నంది ఆలయాలను సందర్శించారు.




# మహా “నందీ”శ్వరుడికి ప్రదోషకాల విశేషాభిషేకం



**మహానంది, డిసెంబర్ 28,(రిపబ్లిక్ న్యూస్)**

మహానందిలో కొలువైన మహానందీశ్వర స్వామి గర్భాలయం ఎదురుగా ఉన్న నందీశ్వర స్వామికి మార్గశిర మాసం, బహుళ త్రయోదశి పురస్కరించుకొని శనివారం సాయంత్రం ప్రదోషకాలంలో విశేషంగా అభిషేకం నిర్వహించారు. ఆలయ వేద పండితులు, అర్చకుల ఆధ్వర్యంలో నందీశ్వర స్వామికి పాలాభిషేకం, పంచామృత అభిషేకం, సుగంధ ద్రవ్య అభిషేకం వైభవంగా జరిపారు. పలు ప్రాంతాల భక్తులు నందీశ్వర అభిషేకంలో పాల్గొని భక్తిశ్రద్ధలతో



పూజలు చేశారు

# మహానందీశ్వరునికి 9.10 లక్షాల ఆదాయం

**మహానంది, డిసెంబరు28, (రిపబ్లిక్ న్యూస్):**

మహానందీశ్వర స్వామివారికి బహిరంగ వేలాల ద్వారా 9లక్షల 10 వేల రూపాయలు ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వాహణ అధికారి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శనివారం మహానంది దేవస్థానంలో బహిరంగ వేలాలు నిర్వహించారు. ఆలయంలో స్వామి అమ్మవారికి సమర్పించిన పూలతో తయారు చేసిన అగరబత్తిలను విక్రయించుకునేందుకు నరసరావుపేట కనుమర్ల పూడి మస్తాన్ రావు 9లక్షల 10వేల రూపాయలకు దక్కించుకున్నారు. కంకణాలు సరఫరా చేసేందుకు శ్రీసాయి స్టార్స్ వారు 2 రూపాయల తో సరఫరా చేసేందుకు హక్కును పొందారని తెలిపారు.ల్యామినేష ఫొటోలు, పులిహోరా, లడ్డు తయారు చేసేందుకు,వివిధ రకాల రసీదు బుక్ లు సరఫరా చేసేందుకు





ఎవరు ముందుకు రాకపోవడంతో వాయిదా వేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఏ ఈఓ మధు, సూపర్డెంట్ శశిధర్ రెడ్డి,భరత్, మల్లయ్య, సుబ్బారెడ్డి, రామ శివ,తది తరులు పాల్గొన్నారు.

# నక్కపల్లిలో రూ. 1000 కోట్లతో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటు





రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత

కేంద్రం నిధుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ముమ్మర యత్నాలు

నక్కపల్లి/పాయకరావుపేట :

అనకాపల్లి జిల్లా పాయకరావుపేట

అసెంబ్లీ నియోజకవర్గంలోని నక్కపల్లిలో 1000 కోట్ల రూపాయలతో బల్క్ డ్రగ్ పార్క్ ఏర్పాటుకు లైన్ క్లియర్ అయినట్లు

రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. ఇక్కడ గల శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల డిగ్రీ కళాశాలలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోం మంత్రి అనిత విలేకరులతో మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గాన్ని ఇండస్ట్రియల్ పార్క్ గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు. గతంలో

తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పారిశ్రామిక క్యారిడార్ కోసం ఏపీఐఐసీ ద్వారా

నక్కపల్లి మండలంలో 4500 ఎకరాల మేర భూమిని సేకరించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనకాపల్లి జిల్లాను పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చేయాలన్న దృఢ నిశ్చయంతో ఉన్నట్లు తెలిపారు.ఇందులో భాగంగానే నక్కపల్లిలో పారిశ్రామిక అభివృద్ధి కోసం 1000 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ సహాయంతో బల్క్ డ్రగ్ పార్క్ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం విస్తృత కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. నక్కపిల్లని ఇండస్ట్రియల్ హబ్ గా తీర్చిదిద్దాలన్న లక్ష్యంగా పెట్టుకున్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు. ఇందులో భాగంగానే ఇప్పటికే 100 వరకు కంపెనీలు పరిశ్రమ ఏర్పాటు కోసం ఇక్కడికి రావడానికి తమ అంగీకారమే తెలియజేసినట్లు ఆమె తెలిపారు. ఇది కాకుండా పాయకరావుపేటలో స్కిల్ డెవలప్మెంట్ కేంద్రం ఏర్పాటు చేసే విషయాన్ని పరిశీలిస్తున్నట్లు ఆమె తెలిపారు. దీనికి సంబంధించి ఇప్పటికే జిల్లా కలెక్టర్ తదితర ఉన్నత అధికారులతో చర్చించడం జరిగిందని అన్నారు. నిజంగా ఇది ఏర్పాటు చేయడం జరిగితే చాలా వరకు ఈ నియోజకవర్గ వాసులకు ఉపాధి అవకాశాలు మరింత మెరుగుపడే వీలుంటుందని హోం మంత్రి అనిత చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి, టిడిపి సీనియర్ నాయకులు లాలం కాసినాయుడు, నక్కపల్లి, ఎస్.రాయవరం మండల టిడిపి అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్, అమలకంటీ అబద్ధం,నాయకులు గొర్రెల రాజబాబు, మజ్జూరి నారాయణరావు, పెద్దిరెడ్డి శ్రీను,యాళ్ల వరహాలు బాబు సహా కూటమి పార్టీల నాయకులు, అధికారులు పలువురు పాల్గొన్నారు.

## హోం మంత్రి అనిత సమక్షంలో టిడిపిలోకి రిటైర్డ్ టీచర్ కట్టా శ్రీను



నక్కపల్లి/పాయకరావుపేట :

మంగవరం గ్రామానికి చెందిన ఉద్యోగ విరమణ చేసిన ఉపాధ్యాయులు కట్టా శ్రీనివాసరావు హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సమక్షంలో తెలుగుదేశం పార్టీలోకి చేరారు. మెగా జాబ్ మేళా కార్యక్రమం ప్రారంభోత్సవానికి శనివారం ఇక్కడకు వచ్చిన ఆమెను మండల టిడిపి అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు టిడిపి నాయకులు కలిసి మండలంలో,టిడిపి కార్యకలాపాలు సహా సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులు గురించి కొద్దిసేపు చర్చించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు చిట్టిబాబు ఆధ్వర్యంలో ఇటీవల పదవి విరమణ చేసిన ఉపాధ్యాయులు కట్టా శ్రీనివాసరావుకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పెద్దిరెడ్డి శ్రీను, వేములపూడి అప్పారావు, ఎస్.రాయవరం మండల టిడిపి అధ్యక్షులు అమలకంటి అబద్ధం సహా టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరం



రాష్ట్ర కాంగ్రెస్ పార్టీరాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్

నక్కపల్లి/పాయకరావుపేట :

గొప్ప ఆర్థిక వేత్త, భారత దేశ ఆర్థిక సంస్కర్త

మన్మోహన్ సింగ్ మృతి చాలా బాధాకరమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఆయన ఆ పార్టీ శ్రేణులతో కలిసి దివంగత నేత మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జగతా శ్రీనివాస్ మాట్లాడుతూ దేశానికి ఎనలేని సేవలు అందించిన మహా నేత సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు.భారత దేశ అభివృద్ధికి మెట్లు వేసిన నాయకుడు మన్మోహన్ జీ అని శ్రీనివాస్ ప్రస్తుతించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు

కర్రి హేమంత్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనకు అధిక ప్రాధాన్యం





రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత

రాష్ట్రంలో రానున్న ఐదేళ్లలో లక్ష ఉద్యోగాల లక్ష్యం

శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళాను ప్రారంభించిన హోమ మంత్రి

**నక్కపల్లి/పాయకరావుపేట :**

నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి అవకాశాల కల్పనకు

కూటమి ప్రభుత్వం అధిక ప్రధాన్యతను ఇస్తున్నట్లు రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. నియోజకవర్గ కేంద్రం పాయకరావుపేట లో గల శ్రీ ప్రకాష్ విద్యా సంస్థల డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం నిర్వహించిన మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా హోం మంత్రి అనిత మాట్లాడుతూ నిరుద్యోగ యువకులకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని ఉద్దేశంతో ఎంతో పట్టుదలతో మెగా జాబ్ మేళా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు.రానున్న ఐదేళ్ల కాలంలో తమ ప్రభుత్వం లక్ష వరకు ఉపాధి అవకాశాల కల్పనకు కృతనిచ్చయంతో ఉన్నట్లు హోం మంత్రి అనిత తెలిపారు.

నిరుద్యోగ యువతీ యువకులకు కూటమి ప్రభుత్వం ఓ వరం లాంటిదని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు. తన అసెంబ్లీ నియోజకవర్గం

పాయకరావుపేటలోజి

ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళాలో 55 వరకు ఐటి, ఆటో మొబైల్ తదితర ప్రధాన కంపెనీలు ఇందులో పాల్గొన్నట్లు ఆమె తెలియజేశారు. ఈ ప్రక్రియలో భాగంగా 4 వేల వరకు నిరుద్యోగ యువత పాల్గొనగా ఇందులో 2800 వరకు నిరుద్యోగులకు పోస్టింగ్ అవకాశాలు కల్పించిన విషయాన్ని ఈ సందర్భంగా హోంమంత్రి అనిత తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాబ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ఎ.కల్యాణి, డి ఆర్ డి ఏ

ప్రాజెక్ట్ డైరెక్టర్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి గోవిందరావు,శ్రీ ప్రకాష్





విద్యా సంస్థల సంయుక్త కార్యదర్శి విజయ ప్రకాష్

సహా పలు విభాగాల అధికారులు, కూటమి పార్టీల నాయకులు, ఫుల్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా వైసిపి నేత దనిశెట్టి జన్మదిన వేడుకలు

శుభాకాంక్షలు తెలిపిన వైసిపి అసెంబ్లీ ఇంచార్జ్

కంబాల జోగులు, మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల



నక్కపల్లి/ పాయకరావుపేట :

మండల వైసిపి సీనియర్ నాయకులు, ఆ పార్టీ మాజీ అధ్యక్షులు ధనిశెట్టి బాబూరావు జన్మదిన వేడుకలు పట్టణంలో గల ఆయన స్వగృహం వద్ద ఆ పార్టీ శ్రేణులు,అభిమానుల ఆనందోత్సహాల మధ్య శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వైసీపీ సీనియర్ నేత బాబురావు ముందుగా కేక్ కట్ చేసి అక్కడికి విచ్చేసిన అభిమానగణానికి అందజేశారు. ఈ సందర్భంగా వైసిపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జ్ కంబాల జోకులు, జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు చిక్కాల రామారావు,ఎంపీపీ ఇసరపు పార్వతి తాతారావుసహా ఆ పార్టీ నాయకులు పలువురు బాబురావుకు పుష్పగుచ్చాలు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా అభిమాన నాయకులు, కార్యకర్తలు పలువురు బాబురావు కు పూలమాలలు వేసి శాలువాతోఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టణ శాఖ అధ్యక్షులుధనిశెట్టి మహేష్, సర్పంచ్ లు పన్నీరు పాపారావు,మేడిశెట్టి రామ గోవింద్, గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, వంగలపూడి సరస్వతి రామరావు,చేపల నాగమణి తాతాజీ,ఎంపీటీసీలు కొంతం నరేష్,పల్యాల లక్ష్మణరావు,గారా వెంకటలక్ష్మి చక్రవర్తి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ రాజేష్ ఖన్నా, ఆ పార్టీ నాయకులుదేవవరపు వెంకటేశ్వరరావు,కొనే పుత్రయ్య,బాలకృష్ణ రెడ్డి,శ్రీను, జగదీష్ ,సత్యనారాయణ,సతీష్,అన్నవరం,నాగేశ్వరావు,సత్తిబాబు,

రాజబాబు,రమణ, చంటి,అప్పల రెడ్డి,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతికిహోం మంత్రి వంగలపూడి అనిత సంతాపం

పేటలో మాజీ ప్రధాని మన్మోహం

సింగ్ చిత్రపటానికి ఘన నివాళులర్పించిన అనిత

నక్కపల్లి/పాయకరావుపేట :

భారతదేశజిగొప్ప ఆర్థిక వేత్త,మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి బాధాకరమని రాష్ట్ర హోం వ్యవహారాల శాఖ మంత్రి వంగలపూడి అనిత విచారం వ్యక్తం చేశారు. స్థానిక శ్రీ ప్రకాష్ డిగ్రీ కళాశాలలో శనివారం ఏర్పాటు చేసిన మెగా జాబ్ మేళా ప్రారంబొత్సవానికి హాజరైన ఆమె జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్ తో కలిసి ముందుగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.పదేళ్ల పాటు భారత ప్రధానిగా సేవలందించిన మన్మోహన్ సింగ్ మృతి భారతదేశానికి తీరని లోటని అన్నారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ ఆమె దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ ప్రకాష్ విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ సహా



అధికారులు పలువురు పాల్గొన్నారు.

## మాసాహెబ్ పేట మాజీ ఉప సర్పంచ్ గెడ్డమూరిని పరామర్శించిన వైసీపీ నేతలు



నక్కపల్లి/ పాయకరావుపేట :

అనారోగ్యానికి గురైఇటీవల ఆపరేషన్ చేయించుకున్న

మాసాహెబ్ పేట మాజీఉప సర్పంచ్ గెడ్డమూరి

సూర్య నారాయణను మాజీ ఎమ్మెల్యే పాయకరావుపేట నియోజకవర్గం ఇన్చార్జ్ కంబాల జోగులు,జిల్లా వ్యవసాయ సలహా మండలి మాజైర్మన్ మండల వైసిపి అధ్యక్షులు చిక్కాల రామరావు సహా ఆ పార్టీ నాయకులు శనివారం పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.మాజీ సర్పంచ్ సూర్యనారాయణ ఇంటికి శనివారం వెళ్లిన నియోజకవర్గ వైసిపి నాయకులు జోగులు,చిక్కాల రామారావు లు సూర్యనారాయణ ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్న తర్వాత అతని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గెడ్డమూరి నీలవేణి శ్రీనివాసరావు, ఎంపీటీసీ కొంతం నరేష్ సహా ఆ పార్టీ నాయకులు,కార్యకర్తలుపాల్గొన్నారు.